# ఆయన మనకు ప్రవక్తలను అనుగ్రహించాడు

ఆరవ పాఠం

ప్రవక్తల యొక్క సాహిత్య విశ్లేషణ

Manuscript

thirdmill

Biblical Education. For the World. For Free.

© 2021 థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్

సర్వహక్కులు ప్రచురణకర్తలవే. ఈ ప్రచురణలోని ఏ భాగమైనను ఏ రూపములోనైనను లేదా ఏ సాధనము ద్వారానైనను ప్రచురణకర్తలైన థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్, ఐఎన్సి, 316 లైవ్ ఓక్స్ బిఎల్విడి, కాసిల్ బెర్రీ, ఫ్లోరిడా 32707, నుండి వ్రాతపూర్వకమైన అనుమతి పొందకుండా పునఃసమీక్షలో క్లుప్తంగా ఉల్లేఖింపబడుట, వ్యాఖ్యానించుట, లేదా పాండిత్యము సంపాదించు ఉద్దేశం కొరకు మినహా పునఃర్ముద్రింపకూడదు.

మరొక విధంగా సుచింపబడితే తప్ప ఇందులోని లేఖన ఉల్లేఖనములన్నియు తెలుగు OV వెర్షన్ నుండి తీసికొనబడినవి. కాపిరైట్ © ది బైబిల్ సొసైటీ అఫ్ ఇండియా.

## థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్

1997లో స్థాపించబడిన థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ఒక లాభాపేక్షలేని ఇవాంజెలికల్ క్రైస్తవ పరిచర్యగా లోకమునకు ఉచితముగా బైబిలు సంబంధమైన విద్యను అందించుటకు ప్రతిష్టింపబడింది.

**బైబిలు విద్య. లోకము కొరకు. ఉచితముగా.**

ప్రపంచవ్యాప్తముగా పరిచర్య కొరకు తగిన తర్ఫీదులేని కొన్ని వందల వేల మంది క్రైస్తవ నాయకులకు ఉచిత క్రైస్తవ విద్యను అందించుట మా లక్ష్యమైయున్నది. ఆంగ్లము, అరబిక్, మాండరిన్, రష్యన్, మరియు స్పానిష్ భాషలలో సాటిలేని మల్టీమీడియా సెమినారిని సిద్ధపరచి, విశ్వవ్యాప్తముగా పంచిపెట్టుట ద్వారా మేము ఈ లక్ష్యమును చేధించుచున్నాము. మా పరిచర్య భాగస్వాముల ద్వారా మా పాఠ్యాంశములు ఒక డజను కంటే ఎక్కువ భాషలలో ప్రస్తుతము అనువదించబడుచున్నాయి. ఈ పాఠ్యాంశములలో చిత్రములతో కూడిన వీడియోలు, ముద్రించబడిన ఉపదేశములు, మరియు ఇంటర్నెట్ వనరులు ఉన్నాయి. పాఠశాలలు, సమూహములు, మరియు వ్యక్తులు ఆన్లైన్ లో మరియు అధ్యయనము చేయు సమాజములలో ఉపయోగించుటకు అనుగుణంగా ఇవి రూపొందించబడినవి.

అనేక సంవత్సరాలుగా, అవార్డులు సంపాదించిన అత్యుత్తమమైన విషయములు మరియు నాణ్యతగల మల్టీమీడియా పాఠములను ఉత్పత్తి చేయుటకు తగుమాత్రపు ఖర్చుతో కూడిన పద్ధతిని మేము అభివృద్ధి చేశాము. మా రచయితలు మరియు సంపాదకులు వేదాంతవిద్యలో తర్ఫీదు పొందిన విద్యావేత్తలు, మా అనువాదకులు వేదాంత ప్రావీణ్యతకలిగి తాము అనువదించు భాషలలో మాతృభాషా నైపుణ్యత కలిగియున్నవారు, మరియు మా పాఠములు లోకవ్యాప్తముగా అనేక సెమినారీలలో బోధించు వందలమంది గౌరవనీయులైన అధ్యాపకులు మరియు కాపరుల యొక్క మెళకువలను కలిగియున్నాయి. ఇంతేగాక, మా గ్రాఫిక్ డిజైనర్లు, ఉదాహరణలను ఇచ్చువారు, మరియు ప్రొడ్యుసర్లు అద్భుతమైన పరికరములను మరియు టెక్నిక్లను ఉపయోగించి ఉన్నతమైన ప్రమాణములతో పనిచేస్తారు.

మా డిస్ట్రిబ్యూషన్ లక్ష్యములను చేధించుటకు, సంఘములతో, సెమినారీలతో, బైబిల్ కళాశాలలతో, మిషనరీలతో, క్రైస్తవ బ్రాడ్కాస్టర్లతో, శాటిలైట్ టెలివిజన్ వారితో, మరియు ఇతర సంస్థలతో థర్డ్ మిలీనియం వ్యూహాత్మక భాగస్వామ్యములను కలిగియున్నది. ఈ భాగస్వామ్యములు ఇప్పటికే లెక్కలేనన్ని వీడియో పాఠములను స్థానిక నయాకులు, కాపరులు, మరియు సెమినరీ విద్యార్థులకు పంచుటకు

కారణమైయ్యాయి. మా వెబ్సైటులు కూడా డిస్ట్రిబ్యూషన్ కు మాధ్యమాలుగా ఉండి, మా పాఠములతో పాటుగా సహాయకరముగా ఉండుటకు అదనపు వనరులను కూడా అందించుచున్నవి. ఉదాహరణకు, మీ సొంత అధ్యయన సమాజమును ఆరంభించుటను గూర్చిన వనరులు.

థర్డ్ మిలీనియం IRS 501(c)(3) కార్పోరేషన్ గా గుర్తింపుపొందినది. మేము సంఘములు, సంస్థలు, వ్యాపారములు, మరియు ప్రజలు వ్యక్తిగతంగా ఇచ్చు టాక్స్-మినహాయింపైన కానుకల మీద ఆధారపడి పనిచేస్తాము. మా పరిచర్యలను గూర్చి అదనపు సమాచారము కొరకు మరియు మీరు మాతో కలసి పరిచర్య చేయు మార్గములను తెలుసుకొనుటకు, ఈ వెబ్సైటును దర్శించండి http://thirdmill.org.

# విషయ సూచిక


ఉపోద్ఘాతము ........ 1

చారిత్రిక కథనములు ........ 1

**కథనముల యొక్క రకములు ........ 2**

జీవిత చరిత్ర ........ 2

స్వచరిత్ర ........ 3

**కథనములలోని విషయాలు ........ 3**

ప్రవచనాత్మక పిలుపు ........ 3

సూచనార్థక చర్యలు ........ 4

దర్శన నివేదికలు ........ 4

చారిత్రిక నేపథ్యములు ........ 5

దేవునితో సంభాషణ ........ 6

**విలాప ప్రార్థనలు ........ 7**

ప్రజల యొక్క పాపములు ........ 7

తీర్పు ........ 8

**స్తుతి ప్రార్థనలు ........ 9**

తీర్పు ........ 10

ఆశీర్వాదములు ........ 10

ప్రజలతో సంభాషణ ........ 12

**తీర్పును గూర్చిన ఉపదేశములు ........ 12**

తీర్పును గూర్చిన దేవోక్తులు ........ 12

శాపమును గూర్చిన దేవోక్తులు ........ 13

వ్యాజ్యము ........ 14

**ఆశీర్వాదమును గూర్చిన ఉపదేశములు ........ 15**

శత్రువుల యొక్క తీర్పు ........ 16

ఆశీర్వాదమును గూర్చిన దేవోక్తులు ........ 16

**మిశ్రమ ఉపదేశములు ........ 17**

తీర్పు-రక్షణను గూర్చిన దేవోక్తులు ........ 17

పశ్చాత్తాపమునకు పిలుపు ........ 17

యుద్ధమునకు పిలుపు ........ 18

ప్రవచనాత్మక వివాదం ........ 18

ఉపమానములు ........ 18

ముగింపు ........ 18





వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

# ఆయన మనకు ప్రవక్తలను అనుగ్రహించాడు

ఆరవ పాఠం

ప్రవక్తల యొక్క సాహిత్య విశ్లేషణ

## ఉపోద్ఘాతము

ఒక సంవత్సరములో బైబిలు అంతటిని చదవాలని నిర్ణయించుకున్న స్నేహితులు అనేకమంది నాకు ఉన్నారు. అయితే అనేక సందర్భములలో, ఈ స్నేహితులు నా యొద్దకు వచ్చి ఇలా చెప్పారు: “రిచార్డ్, పాత నిబంధన ప్రవచన గ్రంథములను చదవడం నేను ఆరంభించినప్పుడు, ఏదో ఒక అంధకారమైన దట్టమైన అడవిలో దారితప్పిపోయినట్లు నాకు అనిపిస్తుంది.” మరియు మనలో చాలామందికి కూడా ఇలానే అనిపిస్తుంది. మనకు ప్రవచన గ్రంథములు తెలుసు అని ఆలోచించడం ఆరంభిస్తాము, కాని పాత నిబంధన ప్రవక్తల యొక్క పరిస్థితులను గూర్చి మనకు తెలియదు కాబట్టి వెంటనే లక్ష్యములేనివారిగా తిరుగుతున్నామన్నట్లు మనకు అనిపిస్తుంది.

సరే, ఈ పాఠంలో బైబిలులోని ఈ భాగములోని పరిస్థితుల యొక్క పరిచయమును మనము చూడబోతున్నాము. కాబట్టి ఈ పాఠమునకు మనము, “ప్రవక్తల యొక్క సాహిత్య విశ్లేషణ” అని పేరు పెట్టాము. ఈ పాఠంలో మనము పాత నిబంధన ప్రవచన గ్రంథములన్నిటిలో కనిపించు మూడు రకములైన సాహిత్యముల మీద దృష్టి పెడదాము; మొదటిగా, చారిత్రిక కథనములు, అనగా ప్రవక్తల జీవితములో జరిగిన సంఘటనలను నమోదు చేయు కథలు; రెండవదిగా, దేవునితో సంభాషణ, అనగా ప్రవక్తలు దేవునితో మాట్లాడుతూ చేసిన ప్రార్థనలను మరియు స్తుతులను నమోదు చేసే వాక్యభాగములు; మరియు మూడవదిగా, జనులతో సంభాషణ, అనగా ప్రవక్తలు తమ తోటి మానవులతో మాట్లాడిన మాటలు. ప్రవచన గ్రంథములలో ఈ విభిన్న రకమైన సాహిత్యములు ఎలా కనిపిస్తాయో అర్థం చేసుకోవడం మనకు ఒక పటమును అందిస్తుంది, అది బైబిలులోని ఈ భాగములో మన కొరకు వేచియున్న నిధుల వైపుకు మనలను నడిపిస్తుంది. మొదటిగా చారిత్రిక కథనములను చూద్దాము.

## చారిత్రిక కథనములు

ప్రతి ఒక్కరికి మంచి కథలు అంటే ఇష్టం. కాబట్టి మనం పుస్తకాలు చదువుతాము మరియు చలనచిత్రములను చూస్తాము. ఎందుకంటే కథలు మనకు సమాచారం మాత్రమే ఇవ్వవు. అవి మన ఊహలను కూడా మేల్కొల్పుతాయి మరియు కొన్ని సమయములలో ఊహించలేని విధంగా మనలను మారుస్తాయి. అవును, మనము బైబిలును గూర్చి ఆలోచన చేయునప్పుడు, బైబిలులో అనేక కథలు లేదా కథనములు ఉన్నాయని మనము గుర్తిస్తాము, కాని సాధారణంగా కథనములను ఆదికాండము, నిర్గమకాండము మరియు సంఖ్యాకాండము వంటి పుస్తకములకు మనము పురమాయిస్తాము. అయితే పాత నిబంధన గ్రంథములోని ప్రవచన గ్రంథములలో కూడా అనేకమైన కథనములు ఉన్నాయని మనం చూడాలి.



వీడియోలు, స్టడీగైడ్స్ మరియు అనేక ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ను thirdmill.org నందు సందర్శించండి.

చారిత్రిక కథనములు అనేక పాత నిబంధన ప్రవచన గ్రంథముల యొక్క పరిస్థితుల మీద పూర్తిగా ఆధిపత్యం చేలాయిస్తున్నాయి. జాబితాలోని అగ్రస్థానంలో యోనా గ్రంథము ఉన్నది. ఆరంభము నుండి అంతము వరకు, ఇది నీనెవె పట్టణమునకు యోనా చేసిన పరిచర్యను మరియు అతని యొక్క వృత్తాంతమును చెబుతుంది. దానియేలు గ్రంథములో కూడా ఎక్కువ భాగము చారిత్రిక కథనముగా ఉంది. దానియేలు దర్శనములు మరియు ప్రవచనములు చారిత్రిక సంఘటనల సందర్భములో అమర్చబడి ఉన్నాయి. దీనికి మించి, యిర్మీయా, యెహెజ్కేలు వంటి గ్రంథములలోని అనేక అధ్యాయములు కూడా చారిత్రిక కథనములను రూపొందిస్తాయి. మరియు కొంతవరకు, హోషేయ, ఆమోసు మరియు యెషయా వంటి గ్రంథములలో కూడా కథనములు అక్కడక్కడా కనిపిస్తాయి. పాత నిబంధన ప్రవచన గ్రంథములను మనము అధ్యయనము చేస్తున్నప్పుడు, చారిత్రిక కథనముల కొరకు మనము ఎల్లప్పుడు వెతకాలి. అవి అనేక పుస్తకములలో ప్రాముఖ్యమైన భాగములను రూపొందిస్తాయి.

రెండు విషయాలను ఉద్ఘాటిస్తూ ప్రవచన గ్రంథములలో చారిత్రిక కథనముల యొక్క పాత్రను మనం అన్వేషించుదాము: మొదటిగా, మనకు ఎదురైయ్యే కథనముల యొక్క రకములు; మరియు రెండవదిగా, ఈ కథనములలోని విషయాలు. ప్రవచన గ్రంథములలో మనం ఎదుర్కొనే కథనముల రకాలను
మొదటిగా చూద్దాము.

## కథనముల యొక్క రకములు

పాత నిబంధన ప్రవచనములలో రెండు ప్రాథమికమైన కథనముల రకములు ఉన్నాయి: జీవితచరిత్ర మరియు స్వచరిత్ర. ఈ పదములు సహజంగా సూచించుచున్నట్లు, జీవిత చరిత్రలు మూడవ వ్యక్తి యొక్క దృష్టికోణములో నుండి వెలువడిన కథనములు కాగా, స్వచరిత్రలు మొదటి వ్యక్తి దృష్టికోణం నుండి చెప్పబడతాయి.

### జీవిత చరిత్ర

కొన్ని సందర్భములలో, జీవిత చరిత్రలు మరియు స్వచరిత్రల కథనములు ఒకే పుస్తకములో కనిపిస్తాయి. ఉదాహరణకు, దానియేలు గ్రంథములోని మొదటి ఆరు అధ్యాయములు దానియేలు యొక్క జీవితములోని అనేకమైన సంఘటనలను మూడవ వ్యక్తి దృష్టికోణంలో నివేదిస్తాయి. మొదటి అధ్యాయములో, బబులోనులో దానియేలు యొక్క శిక్షణను గూర్చి మనం చదువుతాము. రెండవ అధ్యాయములో, నెబుకద్నెజరు యొక్క గొప్ప ప్రతిమను గూర్చిన కలను మరియు దానియేలు ఆ కల యొక్క భావము చెప్పుటను గూర్చి మనము చదువుతాము. మూడవ అధ్యాయములో మండుచున్న గుండమును గూర్చిన కథనము ఉంది, మరియు నాల్గవ అధ్యాయము నెబుకద్నెజరు చెట్టును గూర్చి కనిన కలను మరియు దానియేలు ఇచ్చిన భావమును నివేదిస్తుంది. తరువాత, ఐదవ అధ్యాయము బెల్షస్సరు గోడ మీద వ్రాయబడిన వ్రాతను చూచిన కాలమును నివేదిస్తుంది, మరియు ఆరవ అధ్యాయములో దానియేలు సింహపు బోనులో వేయబడిన కథనము ఉన్నది. ఈ అధ్యాయములన్నియు జీవిత చరిత్ర యొక్క రూపమును సంతరించుకుంటాయి. ఇవి పాత నిబంధన ప్రవక్తయైన దానియేలును గూర్చి మూడవ వ్యక్తి దృష్టికోణములో కథనములను రూపొందించాయి.



వీడియోలు, స్టడీగైడ్స్ మరియు అనేక ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ను thirdmill.org నందు సందర్శించండి

### స్వచరిత్ర

దానియేలు గ్రంథములోని మొదటి ఆరు అధ్యాయములు జీవిత చరిత్రలు అయినప్పటికీ, 7-12 అధ్యాయములు స్వచరిత్ర మీద దృష్టిపెడతాయి. ప్రతి భాగము కూడా చిన్న పరిచయముతో ఆరంభమౌతుంది, కాని పరిస్థితులు మాత్రం మొదటి-వ్యక్తి కథనముల ద్వారా శాసించబడతాయి. దానియేలుకు ఏమి జరిగిందో స్వయంగా తన సొంత మాటలలోనే అతడు నివేదించాడు. ఏడవ అధ్యాయములో నాలుగు జంతువులను గూర్చిన కలను గూర్చి దానియేలు ఇచ్చిన స్వీయ కథనము నివేదిస్తుంది. దానియేలు గ్రంథము ఎనిమిదయ అధ్యాయము మేకపోతు మరియు పొట్టేలును గూర్చి అతడు చూచిన కలను చెబుతుంది. చెరలో ఉన్నవారు తమ దేశముకు తిరిగిరావాలని దానియేలు చేసిన ప్రార్థన యొక్క స్వచరిత్ర తొమ్మిదవ అధ్యాయములో ఉంది. మరియు 10-12 అధ్యాయములు దేవుని ప్రజల యొక్క భవిష్యత్తును గూర్చి దానియేలు చూసిన దర్శనము యొక్క స్వచరిత్ర నివేదికలను అందిస్తాయి.

పాత నిబంధన ప్రవచన గ్రంథములను మనం అధ్యయనం చేయుచుండగా, అనేక జీవిత చరిత్రలను మరియు స్వచరిత్రలను మనం చూడబోతున్నాము, మరియు వాటిని అధ్యయనము చేయబోవుచున్నప్పుడు ఈ శైలుల విషయంలో మనం ఎల్లప్పుడు జాగ్రత్త వహించాలి. పాత నిబంధన రచయితలు కథన రూపములో వ్రాశారు గనుక వారు తమ పాఠములను పరోక్షంగా మనకు బోధిస్తారు, మరియు ఈ శైలులను మనము చూడలేకపోతే, వారు మనకు ఇవ్వవలసిన ముఖ్యమైన సందేశములను కూడా మనం చూడలేకపోతాము.

చారిత్రిక కథనములు ప్రవచనాత్మక పుస్తకములలో ఒక ముఖ్యమైన భాగముగా ఉన్నాయని మనము చూశాము కాబట్టి, ఇప్పుడు మరొక ప్రశ్నను అడుగుటకు మనం సిద్ధముగా ఉన్నాము: ఈ కథనములలోని ప్రధానమైన విషయములు ఏవి?

## కథనములలోని విషయాలు

కథనములు నాలుగు ప్రధానమైన దిశలలో కేంద్రీకృతమై ఉన్నాయని ప్రవచన గ్రంథములన్నిటిలో మనం చూస్తాము: మొదటిగా, ప్రవచనాత్మక పిలుపు; రెండవదిగా, సూచనార్థక చర్యలు; మూడవదిగా, దర్శన నివేదికలు; మరియు నాల్గవదిగా, చారిత్రిక నేపథ్యములు.

### ప్రవచనాత్మక పిలుపు

ప్రవచనాత్మక పిలుపు దేవుడు తన పక్షమున మాట్లాడుటకు ప్రవక్తలను నియమించిన కాలములను గూర్చి నివేదిస్తుంది. ఈ విధమైన నివేదిక అనేక కీలకమైన వాక్యభాగములలో కనిపిస్తుంది. ఉదాహరణకు, యెషయా 6లో దేవుడు యెషయాను పిలచిన నివేదిక కనిపిస్తుంది. దేవుని నిబంధనకు ప్రతినిధిగా ఉండునట్లు దేవుడు యిర్మీయాను ఎలా పిలచాడో యిర్మీయా 1 చెబుతుంది. అదే విధంగా, యెహెజ్కేలు 2లో, ఆయనను ప్రత్యేకముగా సేవించుటకు దేవుడు యెహెజ్కేలును పిలచాడని మనం నేర్చుకుంటాము. ఈ వాక్యభాగములన్నిటిలో, మనము కథలను లేదా కథనములను చూస్తాము, దేవుని యెదుట ప్రవక్తల యొక్క విధేయతను చూస్తాము మరియు దేవుడు వారి పరిచర్యలకు అధికారం ఇచ్చాడని ప్రవక్తలు ఎలా ధృవీకరించారో మనం చూస్తాము.



వీడియోలు, స్టడీగైడ్స్ మరియు అనేక ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ను thirdmill.org నందు సందర్శించండి

దేవుడు తన మాటచొప్పున కార్యములు జరిగించుటకు ప్రవక్తలను పిలచాడని నిరూపించడానికి లేదా ధృవీకరించడానికి ప్రవచనాత్మక పిలుపును గూర్చిన కథలు రూపొందించబడ్డాయి. మరియు పాత నిబంధన ప్రవక్తలు ప్రజాదరణ లేని లేదా అంగీకరించడానికి సులభముకాని విషయాలను ఎక్కువగా చెప్పేవారు కాబట్టి ఇది చాలా ముఖ్యమైన విషయమైయున్నది. ఆయన సేవ చేయుటకు దేవుడు ఈ మనుష్యులను పిలిచాడని ఈ కథలు ధృవీకరించుచున్నట్లు మనం ఎల్లప్పుడు గుర్తుంచుకోవాలి. పాత నిబంధన ప్రవక్తలను మనం వినుచున్నప్పుడు, మనకు నచ్చని మరియు మనం అంగీకరించని విషయాలను మనం వినబోతున్నాము, అయితే ప్రవక్తలను దేవుడు పిలచాడు అను విషయమును మాత్రం మనం తప్పక జ్ఞాపకం ఉంచుకోవాలి.

## సూచనార్ధక చర్యలు

ప్రవచన గ్రంథములలోని చారిత్రిక కథనములు ప్రవక్తల యొక్క సూచనార్ధక చర్యల మీద కూడా దృష్టిపెడతాయి. వారి పరిచర్యలకు సూచనార్ధక విలువను తీసుకువచ్చే కొన్ని చర్యలను చేయమని దేవుడు తన ప్రతినిధులను చాలాసార్లు పిలచాడు. ఉదాహరణకు, యిర్మీయా 13లో, యూదా రాజ్యము యొక్క దుర్నీతిని ఉదహరించడానికి తన నడికట్టును తీసుకొనిపోయి అది చెడిపోయేవరకు దానిని పాతిపెట్టి ఉంచమని ప్రవక్తకు ఆజ్ఞ ఇవ్వబడింది. 19వ అధ్యాయములో, యూదాకు జరుగబోవు విషయములకు సూచనార్ధకంగా ఒక మంటి కూజాను కొందరు పెద్దల యెదుట పగులగొట్టమని యిర్మీయాకు ఆజ్ఞ ఇవ్వబడింది. 32వ అధ్యాయములో, ఒకానొక దినమందు దేవుడు తన ప్రజలను తమ దేశముకు తిరిగి రప్పిస్తాడని ధృవీకరించడానికి సూచనార్ధకంగా ఒక భూమిని కొని దానియొక్క దస్తావేజును భద్రముగా ఉంచమని దేవుడు యిర్మీయాకు ఆజ్ఞాపించాడు.

ప్రవచన గ్రంథములలో జరిగే అనేక సూచనార్ధక చర్యలలో యిర్మీయా గ్రంథములోని ఈ ఉదాహరణలు కొన్ని మాత్రమే. హోషేయ మరియు యెహెజ్కేలు గ్రంథములు ఇటువంటి సంఘటనలతో నిండియున్నాయి. పాత నిబంధన గ్రంథములో, ప్రవక్తల ద్వారా దేవుడు మాట్లాడిన విషయములను దేవుని ప్రజలు తమ యొక్క నేత్రములతో చూడగలిగారు. మరియు ఈ నివేదికలను మనము చదువుచుండగా, దేవుడు ప్రవక్తల ద్వారా ఏమి మాట్లాడుచున్నాడో మనము కూడా మన నేత్రములతో చూడగలుగుతాము.

## దర్శన నివేదికలు

ప్రవచనాత్మక పిలుపు మరియు సూచనార్ధక చర్యలను గూర్చిన నివేదికలతో పాటుగా, ప్రవచన గ్రంథములలో చారిత్రిక కథనములు యొక్క మూడవ రకమును మనము చూస్తాము – దర్శన నివేదికలు. దర్శన నివేదికలు అనగా ప్రవక్తలు దేవునిని చూచిన విషయమును గూర్చి వివరించే వాక్యభాగములు. దర్శన నివేదికలను గూర్చిన ఒక అతి ముఖ్యమైన క్రమము ఆమోసు 7:1-9లో కనిపిస్తుంది. ఈ వాక్యభాగము మూడు దర్శనములను గూర్చి నివేదిస్తుంది. మొదటిగా, 7:1-3లో, మిడుతలు వచ్చి ఉత్తర ఇశ్రాయేలు రాజ్యమును నాశనము చేయుబోచుతున్నాయి అని యెహోవా ఆమోసుకు చూపించాడు, అయితే ఆమోసు ఆ దర్శనముకు ప్రతిస్పందించాడు. 7:2లో అతడు ఈ మాటలు చెప్పాడు:

> ప్రభువైన యెహోవా, నీవు దయచేసి క్షమించుము, యాకోబు కొద్ది జనముగలవాడు, అతడేలాగు నిలుచును? ఆమోసు (7:2).

అటువంటి భయంకరమైన మిడుతల తెగులు ద్వారా దేవుని ప్రజల శేషం కూడా జీవించలేరు అని ఆమోసు ఆందోళన చెందాడు. కాబట్టి, 3వ వచనములో, యెహోవా పశ్చాత్తాపపడి అది జరుగదని సెలవిచ్చాడు.

అదే విధంగా, ఆమోసు 7వ అధ్యాయము, 4-6 వచనములులో, ఉత్తర ఇశ్రాయేలు రాజ్యమును హరించివేయుటకు అగ్ని లేదా కరువు రాబోవుచున్నట్లు చూచుటకు దేవుడు ఆమోసుకు అనుమతించాడు. ఆమోసు మరలా ప్రతిస్పందించి, ఆమోసు 7:5లో యెహోవాకు ఇలా మొరపెట్టాడు:

**ప్రభువైన యెహోవా, యాకోబు కొద్ది జనముగలవాడు, అతడేలాగు నిలుచును? (ఆమోసు 7:5)**

మరోసారి, 6వ వచనములో, దేవుడు పశ్చాత్తాపపడ్డాడు.

తరువాత ఆమోసు 7:7-9లో మూడవ దర్శనమును గూర్చిన నివేదిక ఉంది. ఇక్కడ దేవుడు మట్టపుగుండు చేతపట్టుకొని గుండు పెట్టి చక్కగా కట్టబడిన యొక గోడమీద నిలువబడి ఉండుటను ఆమోసు చూశాడు. గోడ వంకరగా ఉందా, లేక దానిని కూల్చివేయవలసిన అవసరత ఉందా అని చూచుటకు ఆయన గోడను కొలిచాడు. ఇప్పుడు, ఈ మట్టపు గుండు దేవుడు తన ప్రజలలోని ప్రతి ఒక్కరికి వ్యక్తిగతంగా తీర్పుతీర్చి ఆయన మీద తిరుగుబాటు చేసిన వారిని మాత్రమే నాశనం చేయబోతున్నాడు అను సత్యమును సూచిస్తుంది. ఈ దర్శనమును గూర్చి ఆమోసు ఏమియు మాట్లాడలేదు. నీతిగల శేషము కనుగొనబడి, మనుగడను సాగిస్తుందని అతడు ఎరిగియున్నాడు.

ప్రవచన గ్రంథములన్నియు ఇటువంటి దర్శన నివేదికలతో నిండిపోయాయి. దేవుని యొక్క గొప్ప రథ సింహాసనమును మనం కనుగొనే యెహెజ్కేలు గ్రంథము మొదటి అధ్యాయము మీకు జ్ఞాపకముండే ఉంటుంది. ప్రవక్తయైన దానియేలు చూచిన అనేక దర్శనములు కూడా మీకు జ్ఞాపకముండియుండవచ్చు. ఈ ప్రవచనాత్మక దర్శన నివేదికలు ప్రవచనాత్మక మాటల యొక్క పరలోక మూలమును మనకు తెలియజేస్తాయి.

## చారిత్రిక నేపథ్యములు

ప్రవచనాత్మక పిలుపులు, సూచనార్థక చర్యలు మరియు దర్శన నివేదికలతో పాటుగా, ప్రవచన గ్రంథములలోని అనేకమైన చారిత్రిక కథనములు చారిత్రిక నేపథ్యములను మనకు అందిస్తాయి. ఈ విధమైన కథనములు ప్రవచన గ్రంథములంతటా అక్కడక్కడా చెల్లాచెదురుగా కనిపిస్తాయి. చారిత్రిక నేపథ్యము మీద దృష్టిసారించు అతి ముఖ్యమైన ఉదాహరణ యెషయా 7-8లో కనిపిస్తుంది. ఈ అధ్యాయములు చారిత్రిక నేపథ్యమును అందిస్తాయి, ఇందులో సుప్రసిద్ధ ప్రవచనమైన యెషయా 7:14 ఉంది. యెషయా 7:14లో మనము ఈ మాటలు చదువుతాము:

> కన్యక గర్భవతియై కుమారుని కని అతనికి ఇమ్మానుయేలను పేరు పెట్టును (యెషయా 7:14).



వీడియోలు, స్టడీగైడ్స్ మరియు అనేక ఇతర నిధుల కొరకు థర్డ్ మిల్లీనియం మినిస్ట్రీస్ను thirdmill.org నందు సందర్శించండి

ఇప్పుడు, ఈ వచనముల వెనుక ఉన్న కథనము, అనగా, యెషయా గ్రంథములో అధ్యాయములు 7-8లోని కథనము యెడల క్రైస్తవులు పొరపాటున చాలా తక్కువ శ్రద్ధ చూపుతారు. ఈ అధ్యాయములు యెషయా యొక్క ప్రవచన వాక్కుకు చారిత్రిక నేపథ్యమును అందిస్తాయి.

యెషయా 7:1-2లో, సిరియా మరియు ఉత్తర ఇశ్రాయేలు బెదిరింపులకు అతడు భయపడినప్పుడు ఆహాజు యొద్దకు యెషయా వెళుతున్నట్లు మనము చదువుతాము. అష్షూరు సామ్రాజ్యముకు వ్యతిరేకంగా తమతో సంకీర్ణమవ్వమని ఆహాజును ఈ దేశాలు కోరాయి. కాబట్టి, 7:3-11లో, యెషయా ఆహాజుకు ఒక హెచ్చరికను జారీ చేశాడని ఈ కథనము మనకు చెబుతుంది. ఈ దేశములలో దేనికిని భయపడవద్దని, తన విమోచన కొరకు యెహోవాను నమ్మాలని అతడు హెచ్చరించాడు. అయితే 7:12లో ఆహాజు దేవుని నమ్ముటకు తిరస్కరించాడని మనం నేర్చుకుంటాము. కాబట్టి, 7:13-8:18లో యెషయా ఆహాజును ఖండించి, అష్షూరు సామ్రాజ్యము ద్వారా యూదా రాజ్యమునకు దేవుడు తీర్పు తీర్చబోతున్నాడు అని అతడు ప్రకటించిన కథనము వివరిస్తుంది. ఈ చారిత్రిక కథనము ఈ వాక్యభాగములోని యెషయా ప్రవచనములకు ఒక చారిత్రిక నేపథ్యమును, సందర్భమును అందించడానికి రూపొందించబడింది. అతని ప్రవచనములను ఈ చారిత్రిక కథనము యొక్క సందర్భములో పెట్టినప్పుడు మాత్రమే యెషయా ప్రవచనములను సరిగా అర్థం చేసుకొనగలము.

పాత నిబంధన ప్రవచనమును లేదా ఒక కథను చదివినప్పుడెల్లా, మనము ఈ ప్రశ్నలను అడగాలి: మనము పిలుపు కథనమును గూర్చి చర్చిస్తున్నామా? మనము సూచనార్థక చర్యను గూర్చి చర్చిస్తున్నామా? లేదా మనము దర్శన నివేదికను గూర్చి చర్చిస్తున్నామా లేదా ప్రవచనముకు చారిత్రిక నేపథ్యమును అందించు కథనమును గూర్చి మాత్రమే చర్చిస్తున్నామా? మనము ఈ విధమైన ప్రశ్నలను అడిగినప్పుడు, మనకు మనముగా ఆ వాక్యభాగములలోని అర్థమును గ్రహించగలుగుతాము, లేనట్లైతే అవి మనకు మర్మముగానే ఉంటాయి.

ప్రవచనాత్మక సాహిత్యము అను మన పాఠములో ఇప్పటివరకు, ప్రవక్తలు తమ పుస్తకములలో చారిత్రిక కథనములను చేర్చారు అని మనం చూశాము. ఇప్పుడు బైబిలులోని ఈ భాగములో కనిపించే రెండవ ప్రధాన రకమైన విషయమును మనం పరిశీలన చేయాలి – ప్రవక్తలు దేవునితో సంభాషించుట.

## దేవునితో సంభాషణ

పాత నిబంధన ప్రవక్తలు దేవుని ప్రేమించే స్త్రీలు మరియు పురుషులుగా ఉన్నారు, కాబట్టి వారి జీవితములు ప్రార్థనతో నిండినవిగా ఉన్నవి. అయితే వారు తమ బైబిలును ప్రేమించారని మరియు తమ బైబిలు నుండి ప్రార్థన ఎలా చేయాలో నేర్చుకున్నారని కూడా మనం జ్ఞాపకముంచుకోవాలి. కాబట్టి కీర్తనలు ప్రభువుకు ప్రార్థించిన మార్గములలోనే పాత నిబంధన ప్రవక్తలు దేవునికి ప్రార్థించారని మనం చూస్తాము. మనము ఊహించగల ప్రతి విధమైన ప్రార్థన ప్రవచన గ్రంథములలో సంపూర్ణముగా కనిపిస్తుంది.

సరళత కొరకు, ప్రవచన గ్రంథములలో కనిపించే ప్రార్థనల వర్ణపటము యొక్క రెండు చివరలను మనము సూచించుదాము. మొదటిగా విలాప ప్రార్థనలను గూర్చి, తరువాత రెండవదిగా, స్తుతి



వీడియోలు, స్టడీగైడ్స్ మరియు అనేక ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ను thirdmill.org నందు సందర్శించండి

ప్రార్థనలను గూర్చి మాట్లాడుదాము. ప్రవక్తలు దేవునితో మాట్లాడినప్పుడు, వారు తమ హృదయములను పరిపూర్ణమైన దుఃఖము మరియు ఆనందముతో వెల్లడిపరచేవారు. విలాప ప్రార్థనలలో ప్రవక్తలు తమ్ముమ్ముమునుతాము ఎలా వ్యక్తపరచుకున్నారో మొదటిగా చూద్దాము.

## విలాప ప్రార్థనలు

దురదృష్టవశాత్తు, నేడు అనేకమంది క్రైస్తవులకు విలాప ప్రార్థనలు గూర్చి తెలియదు. విలాపములు అనగా నిరుత్సాహమును, విచారమును మరియు కలవరమును ప్రభువుకు తెలియజేయు ప్రార్థనలు. మన దినములో, అనేకమంది క్రైస్తవులు ఈ విధముగా ప్రార్థన చేయుట సరికాదు అని అనుకుంటారు, కాని ఈ విధమైన ప్రార్థనలు ప్రభువుతో మనకున్న జీవితములో అతి ముఖ్యమైన భాగము అని పాత నిబంధన ప్రవక్తలు మనకు చెబుతారు. ప్రవక్తలు తమ యొక్క కలవరమును, నిరుత్సాహమును మరియు విచారముమును ప్రార్థన ద్వారా దేవునికి చెప్పేవారు. ప్రవచన గ్రంథములన్నిటిలో విలాపములు కనిపిస్తాయి. యిర్మీయా, విలాపవాక్యములు, మరియు హబక్కూకు విస్తృతమైన విలాపములకు ప్రసిద్ధిగాంచిన పుస్తకాలుగా ఉన్నాయి, కాని ఈ విధమైన ప్రార్థనలు అనేక ఇతర ప్రవచన పుస్తకములలో కూడా కనిపిస్తాయి. వాస్తవంగా చెప్పాలంటే, హగ్గయి గ్రంథము మాత్రమే విలాపములకు దగ్గర సంబంధం కలిగిన ఒక్క వాక్యభాగము కూడా లేని ఒకేఒక ప్రవచన పుస్తకముగా ఉంది. ప్రవచన గ్రంథములలో విలాప ప్రార్థనలు తరచుగా కనిపించుట ఇవి ప్రవచనాత్మక పరిచర్యకు కేంద్ర భాగమైయున్నాయని సూచిస్తుంది.

ప్రవక్తలు తమ విషయాలను విలాపముల ద్వారా ప్రభువుకు తెలియజేసేవారు, ఎందుకంటే దేవుని ప్రజల యొక్క చరిత్రలోని అత్యంత కష్టమైన సమయమును వారు ఎదుర్కొన్నారు. పాత నిబంధన ప్రవచన గ్రంథములలో విలాపములు ఎలా కనిపిస్తాయో వివరించుట, ప్రవక్తలు సాధారణంగా రెండు వేర్వేరు విషయాలను గూర్చి విలపించారని గ్రహించుట సహాయపడుతుంది: మొదటిగా, దేవుని ప్రజల యొక్క పాపము; మరియు రెండవదిగా, పాపముకు వ్యతిరేకంగా వచ్చు దేవుని తీర్పు. హబక్కూకు గ్రంథములో ఉన్న విలాపములను పరిశీలించుట ప్రవక్తల యొక్క విలాపములును గూర్చిన ఈ రెండు విషయాలను ఉదహరించుటకు ఒక ఉత్తమమైన మార్గమైయున్నది. బబులోను సంక్షోభమునకు ముందు మరియు సంక్షోభము సమయములో యూదా రాజ్యములో హబక్కూకు పరిచర్య చేశాడు, మరియు ఈ కారణము చేత, రెండు పెద్ద సమస్యలను గూర్చి హబక్కూకు దేవునితో మాట్లాడాడు. ఒక వైపు, 1:2-4లో ఇశ్రాయేలు పాపమును గూర్చి మరియు ఇశ్రాయేలు దేవుని మీద తిరుగుబాటు చేసిన విధానమును గూర్చి విలపించాడు. అటు తరువాత మొదటి అధ్యాయములో, బబులోనీయుల దురాక్రమణలో దేవుని తీర్పు యొక్క భీకరత్వమును గూర్చి అతడు విలపించాడు. దేవుని ప్రజల యొక్క పాపములను గూర్చి ప్రవక్త ఎలా విలపించాడో చూస్తూ ఆరంభిద్దాము.

### ప్రజల యొక్క పాపములు

అతని పుస్తకము యొక్క ఆరంభములో, హబక్కూకు దేవుని ప్రజల యొక్క పాపములను ప్రతిబింబిస్తూ యెహోవాకు మొరపెట్టాడు. హబక్కూకు 1:2లో, మనము ఈ మాటలు చదువుతాము:

యెహోవా, నేను మొఱ్ఱపెట్టినను నీవెన్నాళ్లు ఆలకింపకుందువు? బలాత్కారము జరుగుచున్నదని నేను నీకు మొఱ్ఱపెట్టినను నీవు రక్షింపక యున్నావు (హబక్కూకు 1:2)

యూదా యొక్క నైతిక స్థితిని గూర్చిన తన మొరను దేవుడు ఆలకించలేదని హబక్కూకు తీవ్రంగా కలవరపడ్డాడు. అనేకమంది ఇతర ప్రవక్తల మాదిరిగానే, భూమిమీద ప్రబలిన అన్యాయమును గూర్చి అతడు ప్రత్యేకంగా కలవరపడ్డాడు. కాబట్టి 1:4లో మనము ఈ మాటలు చదువుతాము:

అందువలన ధర్మశాస్త్రము నిరర్థకమాయెను, న్యాయము ఎన్నడును జరుగకుండ మానిపోయెను, భక్తిహీనులు వచ్చి నీతిపరులను చుట్టుకొందురు, న్యాయము చెడిపోవుచున్నది (హబక్కూకు 1:4).

దేవుని ప్రజల యొక్క పాపముల విషయములో దేవుడు తీర్పు తీర్చలేదని హబక్కూకు బాధపడ్డాడు. అతడు నిరాశను, నిస్సహాయతను అనుభవించాడు. హబక్కూకు గ్రంథములోని ఈ ఆరంభ ప్రార్థన ప్రవక్తలు తమ హృదయములను దేవునికి వ్యక్తపరచిన కేంద్ర భాగాలలో ఒకటిగా ఉంది. వారు దేవుని ప్రజల యొక్క బాధను మరియు శ్రమను చూచినప్పుడు, వారేమియు చేయలేదు గాని, వారు దేవునికి మొరపెట్టారు మరియు విలాపముతో మొరపెట్టమని ప్రజలకు పిలుపునిచ్చారు.

మనము ఇంతకుముందు చూచినట్లుగా, వారి పాపములను బట్టి యూదా ప్రజలను శిక్షించమని హబక్కూకు దేవునికి మొరపెట్టాడు. మరియు మనము హబక్కూకు గ్రంథమును చదివినప్పుడు, 1:5-11లో, యూదా దుష్టత్వమును వెంటనే శిక్షిస్తానని చెబుతూ దేవుడు హబక్కూకు ప్రార్థనకు స్పందించడం మనం చూస్తాము. 1:6లో మనము ఈ విధంగా చదువుతాము:

తమవికాని ఉనికిపట్టులను ఆక్రమించవలెనని భూదిగంతములవరకు సంచరించు ఉద్రేకముగల క్రూరులగు కల్దీయులను నేను రేపుచున్నాను (హబక్కూకు 1:6).

యూదాలో అన్యాయము జరిగించిన వారికి తీర్పు తీర్చమని ప్రవక్త పెట్టిన మొరను ఆలకిస్తానని దేవుడు వాగ్దానం చేశాడు. ఇప్పుడు, దేవుడు హబక్కూకుకు ఇచ్చిన మాట మీద నిలబడ్డాడు, మరియు నిబంధన తీర్పుగా ఆయన బబులోనీయులను పంపించాడు, మరియు వారు యూదాను స్వాధీనపరచుకొని, దేవుని ప్రజలతో దుర్వ్యవహారం చేశారు.

## తీర్పు

అయితే, దేవుడు తీర్పు తీర్చిన తరువాత, హబక్కూకు మరొక్కసారి పరిస్థితిని పరిశీలించి, ప్రవచన గ్రంథములలో మనకు కనిపించే రెండవ రకమైన విలాపమును చేశాడు – దేవుని తీర్పును బట్టి విలపించుట. బబులోనీయుల ఆధ్వర్యంలో యూదా రాజ్యము అనుభవిస్తున్న బాధలను బట్టి అతడు ఎలా ప్రార్థించాడో వినండి: హబక్కూకు 1:13 ఈ మాటలను చెబుతుంది:



వీడియోలు, స్టడీగైడ్స్ మరియు అనేక ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ను thirdmill.org నందు సందర్శించండి

> నీ కనుదృష్టి దుష్టత్వము చూడలేనంత నిష్కళంకమైనది గదా; కపటులను నీవు చూచియు, దుర్మార్గులు తమకంటె ఎక్కువ నీతిపరులను నాశనము చేయగా నీవు చూచియు ఎందుకు ఊరకున్నావు? (హబక్కూకు 1:13)

దేవుని ప్రజలు భయంకరముగా పాపము చేశారని ప్రవక్తకు తెలుసు, అయితే బబులోనీయుల యొక్క పాపము మరింత గొప్పది అని అతడు ఇప్పుడు గ్రహించాడు. అన్యదేశపు బానిసత్వంలోని బాధలు మరియు శ్రమలు దేవుని యొద్ద విలపించునట్లు హబక్కూకును బలవంతం చేశాయి. మరియు హబక్కూకు మొరకు ఫలితంగా, 2:2-20లో దేవుడు ప్రవక్తతో ఇలా చెప్పాడు, బబులోనీయుల బానిసత్వం వలన ఒక దినమున వారిని శిక్షిస్తాను. ఉదాహరణకు, 2:8లో, బబులోనీయులతో చెప్పబడిన ఈ మాటలను మనము చదువుతాము:

> బహు జనముల ఆస్తిని నీవు కొల్ల పెట్టి యున్నావు గనుక శేషించిన జనులు నిన్ను కొల్ల పెట్టుదురు (హబక్కూకు 2:8)

దేవుని తీర్పు యొక్క తీవ్రతను గూర్చి హబక్కూకు పెట్టిన మొర పరలోక సింహాసనమును చేరుకుంది మరియు బబులోను నాశనమైపోతుంది అని దేవుడు అతనికి హామీ ఇచ్చాడు.

ప్రవచన గ్రంథములంతటా, దేవుని సేవకులైన వీరు తమ భారమును ప్రభువు మీద మోపుటకు విలాప ప్రార్థనలను చేసేవారని మనం చూస్తాము. తమ శత్రువులు నాశనము చేయబడతారని ఇశ్రాయేలు ప్రజలకు నిర్ధారించుటకు వారు అన్యజనుల కొరకు కూడా విలాప ప్రార్థనలు చేశారని కొన్ని సందర్భాలలో మనం చూస్తాము. కాని సాధారణంగా, తమ పాపములు ఎంత తీవ్రంగా ఉన్నవో ప్రజలకు తెలియజేయడానికి మరియు పశ్చాత్తాపపడమని వారికి పిలుపునిచ్చుటకు వారు ఈ భారములను ప్రభువు మీద మోపేవారు.

ప్రవక్తలు దేవునితో సంభాషించే మార్గములలో విలాపములు ఒక మార్గముగా ఉన్నాయి. ఇప్పుడు ప్రవచన గ్రంథములలో కనిపించే రెండవ రకమైన ప్రార్థనను మనము చూడాలి – దేవునిని స్తుతించుట.

## స్తుతి ప్రార్థనలు

కీర్తనల గ్రంథములో దేవునికి స్తుతి చెల్లించుటను గూర్చి అనేక ఉదాహరణలు ఉన్నట్లే, ప్రవక్తలు కూడా దేవునితో మాట్లాడునప్పుడు ఈ విధమైన వ్యక్తీకరణమునే ఉపయోగించేవారు. సాధారణంగా వారు దేవుని గొప్ప నిబంధన ఆశీర్వాదములను బట్టి ఆయనను స్తుతించేవారు. ప్రవక్తలు దేవుడు చేయు మంచి కార్యములను చూచినప్పుడు, వారాయన యొద్దకు స్తుతులతో వచ్చేవారు. దేవునికి స్తుతి చెల్లించుట అనేక ప్రవచన పుస్తకములలో కనిపిస్తుంది. ప్రవక్తలకు ఇది ఒక ముఖ్యమైన అంశముగా ఉంది. హబక్కూకు గ్రంథము చివరిలో కనిపించు దేవుని యొక్క స్తుతిని గమనించుట ద్వారా ఈ పుస్తకమును గూర్చిన మన పరిశీలనను ముగించబోతున్నాము.

మనము ఇప్పటికే చూచినట్లుగా, హబక్కూకు గ్రంథములో ఎక్కువ శాతము ప్రధమంగా ప్రవక్త యొక్క విలాపము మరియు అతని విలాపముకు దేవుడు ఇచ్చిన ప్రతిస్పందనను గూర్చి చర్చిస్తుంది.



వీడియోలు, స్టడీగైడ్స్ మరియు అనేక ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ను thirdmill.org నందు సందర్శించండి

అయితే పుస్తకములోని చివరి అధ్యాయము విలాపము నుండి స్తుతి వైపుకు మారుతుంది. బబులోనీయులు దేవుని ప్రజలతో దుర్వ్యవహరించినందున వారిని నాశనం చేస్తానని దేవుడు వాగ్దానం చేసిన తరువాత, హబక్కూకు దేవునికి ఒక అద్భుతమైన స్తుతియాగమును అర్పించాడు. హబక్కూకు గ్రంథములో మనము ఎటువంటి స్తుతియాగమును కనుగొంటాము? ప్రవచన గ్రంథములంతటా, దేవునికి స్తుతి చెల్లించుటలో రెండు అంశాలు కేంద్ర స్థానమును పొందుతాయి. ప్రవక్తలు దేవునికి స్తుతియాగము చెల్లించినప్పుడు, వారు ఆయన ఇచ్చిన తీర్పును బట్టి మరియు ఆయన ఆశీర్వాదములను బట్టి స్తుతి చెల్లించారు. హబక్కూకు మూడవ అధ్యాయమును మనం చూచినప్పుడు, అతడు కూడా ఈ పద్ధతిని అనుసరించినట్లు మనం చూస్తాము.

## తీర్పు

హబక్కూకు 3:11-12లో, ప్రవక్త ఈ మాటలను సెలవిస్తున్నాడు:

> నీ ఈటెలు తళతళలాడగా సంచరించు నీ బాణముల కాంతికి భయపడి సూర్యచంద్రులు తమ నివాసములలో ఆగిపోవుదురు. బహు రౌద్రము కలిగి నీవు భూమిమీద సంచరించుచున్నావు మహోగ్రుడవై జనములను అణగద్రొక్కుచున్నావు (హబక్కూకు 3:11-12)

దేశములను ముట్టడివేసి తీర్పులో వారిని నాశనము చేయు ఆయన యొక్క సామర్థ్యమును బట్టి ప్రవక్త దేవునికి స్తుతియాగము చెల్లిస్తూ ప్రశంసించిన విధానమును ఇక్కడ మనం చూస్తాము.

తీర్పును గూర్చి స్తుతియాగము చెల్లించు ఈ అంశము ప్రవచన గ్రంథములలో అనేకచోట్ల కనిపిస్తుంది. ఉదాహరణకు, 40:22-23లో ప్రవక్తయైన యెషయా దేవునిని ఈ విధంగా స్తుతిస్తున్నాడు:

> ఆయన భూమండలముమీద ఆసీనుడైయున్నాడు దాని నివాసులు మిడతలవలె కనబడుచున్నారు ఒకడు తెరను విప్పినట్లు ఆయన ఆకాశవైశాల్యమును వ్యాపింపజేసెను ఒకడు గుడారము వేసినట్లు ఆయన దానిని నివాస స్థలముగా ఏర్పరచెను. రాజులను ఆయన లేకుండచేయును భూమియొక్క న్యాయాధిపతులను మాయాస్వరూపులుగా చేయును (యెషయా 40:22-23).

దేవుని తీర్పును బట్టి ఆయనను స్తుతించే వాక్యభాగములను మనం పరిశీలించినప్పుడు, మనకు చాలా వింతగా అనిపిస్తుంది. భూసంబంధమైన ఆశీర్వాదములను బట్టి మాత్రమే దేవునిని స్తుతించాలి అని నేటి క్రైస్తవులు భావిస్తారు, కాని వాస్తవమేమిటంటే – ప్రపంచము దేవుని ప్రజలను హింసిస్తుంది. తత్ఫలితంగా, ఆయన ప్రజలను హింసించువారికి దేవుడు తీర్పు తీర్చినప్పుడు, దేవుని ప్రజలు ఆయనకు స్తుతి చెల్లించాలి. ప్రవక్తలు దీనిని అర్థం చేసుకున్నారు కాబట్టి వారు దేవుని తీర్పులను బట్టి ఆయనకు స్తుతులు చెల్లించారు.

## ఆశీర్వాదములు

తీర్పు మరియు ఆశీర్వాదముకు మధ్య ఉన్న పరస్పర సంబంధం ప్రవక్తల స్తుతుల యొక్క రెండవ దృష్టికి మనలను తీసుకువస్తుంది. ప్రవక్తలు ఎల్లప్పుడు తీర్పును బట్టి మాత్రమే దేవునిని



వీడియోలు, స్టడీగైడ్స్ మరియు అనేక ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ను thirdmill.org నందు సందర్శించండి

స్తుతించలేదుగాని, ఆయన తన ప్రజలకు అనుగ్రహించే అనేక ఆశీర్వాదములను బట్టి కూడా స్తుతులు చెల్లించారు. ఉదాహరణకు, తీర్పులో దేవుని యొక్క శక్తిని బట్టి ప్రవక్తయైన హబక్కూకు ఎందుకు ఆయనను స్తుతించాడో స్పష్టంగా వ్యక్తపరచాడు. హబక్కూకు 3:12-13లో, మనము ఈ మాటలు చదువుతాము:

> బహు రౌద్రము కలిగి నీవు భూమిమీద సంచరించుచున్నావు మహోగ్రుడవై జనములను అణగద్రొక్కుచున్నావు. నీ జనులను రక్షించుటకు నీవు బయలుదేరుచున్నావు నీవు నియమించిన అభిషిక్తుని రక్షించుటకు బయలుదేరుచున్నావు (హబక్కూకు 3:12-13).

ఒక దినమున దేవుడు దుష్టులకు తీర్పుతీర్చి, ఇశ్రాయేలు రాజ్యమును విడిపించి, దావీదు కుటుంబమును పునరుద్ధరించడం హబక్కూకు చూశాడు. హబక్కూకు ఈ సంఘటనలను చూసి దేవుని యొక్క తీర్పులను బట్టి ఆయనను స్తుతించాడు.

అదే విధంగా, స్తుతిని గూర్చిన దేవుని మాటలను ఉల్లేఖిస్తూ ప్రవక్తయైన యెషయా కూడా దేవునిని ఘనపరచాడు. యెషయా 44:24లో ఈ మాటలు కనిపిస్తాయి:

> గర్భమునుండి నిన్ను నిర్మించిన నీ విమోచకుడగు యెహోవా ఈలాగు సెలవిచ్చుచున్నాడు యెహోవానగు నేనే సమస్తమును జరిగించువాడను నేనొకడనే ఆకాశమును విశాలపరచినవాడను నేనే భూమిని పరచినవాడను (యెషయా 44:24).

తరువాత 44:26లో ప్రవక్త ఇలా కొనసాగించాడు:

> నేనే నా సేవకుని మాట రూఢిపరచువాడను … యెరూషలేము “నివాసస్థలమగుననియు,” యూదా నగరులనుగూర్చి “అవి కట్టబడుననియు,” నేను ఆజ్ఞ ఇచ్చియున్నాను, “దాని పాడైన స్థలములను బాగుచేయువాడను నేనే” (యెషయా 44:26).

ప్రవక్తలు దుఃఖము మరియు విలాప ప్రార్థనలను మాత్రమే అర్పించేవారు కాదుగాని, దేవునికి స్తుతియాగము కూడా అర్పించేవారు. మరియు వాస్తవిక పాఠకులు ఈ మాటలను చదివినప్పుడు, వారు కూడా దేవునిని స్తుతించేవారు. దేవుని యొక్క ఆశీర్వాదములు మరియు ఆయన తీర్పులను బట్టి ప్రవక్తలు స్తుతియాగము చెల్లించుటను గూర్చి మనము వినినప్పుడు, వారితో కలసి మనము కూడా స్తుతియాగము చెల్లించాలి.

ఇప్పటి వరకు ఈ పాఠంలో, ప్రవచన గ్రంథములలో చారిత్రిక కథనములు మరియు ప్రవక్తలు దేవునితో సంభాషించుట అను విషయములు ఉన్నాయి అని మనం చూశాము. ఇప్పుడు మనం పాత నిబంధన ప్రవచన గ్రంథములలో కనుగొనబడే మూడవ ప్రధాన సాహిత్య రకమును చూద్దాము – ప్రజలతో సంభాషించుట.



వీడియోలు, స్టడీగైడ్స్ మరియు అనేక ఇతర నిధుల కొరకు థర్డ్మి లీనియం మినిస్ట్రీస్ను thirdmill.org నందు సందర్శించండి

# ప్రజలతో సంభాషణ

ప్రవచన గ్రంథములలోని చారిత్రిక కథనములు మరియు ప్రార్థనలు ప్రాముఖ్యమైనవిగా ఉన్నప్పటికీ, ఈ శైలులు దేవుడు ప్రవక్తలను పిలచిన ముఖ్య ఉద్దేశముతో వ్యవహరించవు. ఆయన దూతలుగా ఉండి, రాజులతో మరియు దృశ్యమైన నిబంధన సమాజములోని ప్రజలతో మాట్లాడాలని, దేవుడు ప్రవక్తలను పిలచాడు, కాబట్టి, వారు మాట్లాడుచున్న మాటలు వాస్తవంగా దేవుని నుండి పొందుకొని ప్రజలకు ప్రకటించబడినవిగా ఉన్నాయి. కాబట్టి ఇప్పుడు మనము ప్రవచన గ్రంథములలో ఉన్న ఈ విధమైన శైలిని చూడవలసియున్నది. ప్రవక్తలు ప్రజలతో సంభాషించుటను గూర్చిన మన చర్చను మూడు భాగములుగా విభాగించుదాము: తీర్పును గూర్చిన ఉపదేశములు; ఆశీర్వాదమును గూర్చిన ఉపదేశములు; మరియు ఆ రెండింటి యొక్క మిశ్రమ ఉపదేశములు లేదా ఈ రెండు తీవ్రతల మధ్య ఉన్న ఉపదేశములు. పాత నిబంధన ప్రవక్తలు నిబంధన ప్రజలకు తీర్పును గూర్చి ప్రకటించిన కొన్ని మార్గములను మొదటిగా చూద్దాము.

## తీర్పును గూర్చిన ఉపదేశములు

ఇటీవల దశాబ్దములలో, ప్రవచన గ్రంథములు మీద పరిశోధన మరియు ఇతర సంస్కృతులలోని సాహిత్యములతో వాటిని సరిపోల్చుట ద్వారా, పాత నిబంధన ప్రవక్తలు తమ ఉపదేశములను విలక్షణమైన రూపములలో లేదా నమూనాలలో ప్రజలకు అందించారని స్పష్టమవుతుంది. ఈ విధమైన ఉపదేశములు మారతగినవిగా ఉన్నాయి గనుక వీటిని వేర్వేరు వ్యక్తులు వేర్వేరు పరిస్థితులకు అనుగుణంగా ఉపయోగిస్తారు, అయితే నిబంధన తీర్పులను ప్రకటించుటకు మూడు ప్రధానమైన ఉపదేశములు ఉపయోగించబడ్డాయి – తీర్పును గూర్చిన దేవోక్తులు, శాపమును గూర్చిన దేవోక్తులు మరియు వ్యాజ్యములు. తీర్పును గూర్చిన దేవోక్తులను మొదటిగా చూద్దాము.

### తీర్పును గూర్చిన దేవోక్తులు

తీర్పును గూర్చిన దేవోక్తులు అనగా పాత నిబంధన ప్రవచన గ్రంథములలో కనిపించే సరళమైన ఉపదేశము. విలక్షణమైన తీర్పును గూర్చిన దేవోక్తి రెండు ప్రధాన భాగములను కలిగి ఉంది: మొదటిగా, ఆరోపణ ఉంది, ఇందులో దేవుని ప్రజల యొక్క పాపములను గూర్చి ప్రవక్తలు ప్రకటించారు, మరియు రెండవదిగా, శిక్ష ఉంది, ఈ శిక్షలో ప్రజలు తమ పాపముల వలన ఎటువంటి నిబంధనా శాపమును అనుభవిస్తారో ప్రవక్త ప్రకటించాడు. కొన్నిసార్లు, ఈ రెండు విషయాలు క్రమములో పైనా క్రిందా ఉంటాయి, లేదా ప్రవక్తే స్వయంగా వాటిని తారుమారు చేస్తాడు. కొన్ని సందర్భములలో, తీర్పును గూర్చిన దేవోక్తి సంక్షిప్తీకరించబడవచ్చు, తద్వారా ఇది ఒక ఆరోపణ లేదా శిక్షను మాత్రమే కలిగి ఉంటుంది. కాని చాలాసార్లు, ఆరోపణ మరియు శిక్ష అను ఈ ప్రాథమిక ద్వంద్వ పద్ధతిని ప్రవక్తలు అనుసరించేవారు.

ఉదాహరణకు, ఆమోసు 4:1-3లో ప్రవక్తయైన ఆమోసు షోమ్రోనుకు వ్యతిరేకముగా తీర్పును గూర్చిన దేవోక్తిని ప్రకటించాడు. ధనికులు, తిండిబోతులైన షోమ్రోను స్త్రీల మీద ఆరోపణలతో అతడు ఆరంభించాడు. 4:1లో మనము ఈ మాటలను చదువుతాము:

> షోమ్రోను పర్వతముననున్న బాషాను ఆవులారా, దరిద్రులను బాధపెట్టుచు బీదలను నలుగగొట్టువారలారా మాకు పానము తెచ్చి ఇయ్యుడని మీ యజమానులతో చెప్పువారలారా, యీ మాట ఆలకించుడి.

ఉత్తర ఇశ్రాయేలులోని బీదలను నలుగగొట్టు షోమ్రోను స్త్రీలను గూర్చి ఆమోసు చేయు ఆరోపణను ఇక్కడ మనం చూస్తాము. బీదల యొక్క అవసరతలను తీర్చుటకు బదులుగా, వారు తమ తిండిబోతుతనమును సంతృప్తిపరచమని తమ భర్తలకు పిలుపునిచ్చారు.

తీర్పును గూర్చిన దేవోక్తులకు సాధారణమైన పద్ధతిలో, ఈ నిబంధనా బాధ్యతను ఉల్లంఘించిన వారి మీదికి దేవుని శిక్ష వస్తుందని ప్రకటించుటను గూర్చి ఆమోసు 4:2-3 చెబుతుంది. ఆమోసు 4:2-3 ఏమి చెబుతుందో వినండి:

> ప్రభువైన యెహోవా తన పరిశుద్ధత తోడని చేసిన ప్రమాణమేదనగా: ఒక కాలము వచ్చుచున్నది, అప్పుడు శత్రువులు మిమ్మును కొంకులచేతను, మీలో శేషించినవారిని గాలముల చేతను పట్టుకొని లాగుదురు. ఇటు అటు తొలగకుండ మీరందరు ప్రాకారపు గండ్లద్వారా పోవుదురు, హర్మోను మార్గమున వెలి వేయబడుదురు; ఇదే యెహోవా వాక్కు (ఆమోసు 4:2-3).

ఒక్క మాటలో, షోమ్రోను నాశనము చేయబడుతుంది అని, మరియు ఈ ధనికులు చెరగొనిపోబడతారని ఆమోసు ప్రకటించాడు.

## శాపమును గూర్చిన దేవోక్తులు

తీర్పును గూర్చిన దేవోక్తులతో పాటుగా, పాత నిబంధన ప్రవక్తలు తరచు శాపమును గూర్చిన దేవోక్తులు అని పిలువబడే పద్ధతిలో నిబంధనా శాపములను ప్రకటించారు. శాపమును గూర్చిన దేవోక్తులు తీర్పును గూర్చిన దేవోక్తులతో సమానంగా ఉంటాయి, ఎందుకంటే అవి సాధారణంగా ఒక ఆరోపణను, తరువాత శిక్షను కలిగి ఉంటాయి. ఈ దేవోక్తులకు ఉన్న ప్రధానమైన వ్యత్యాసం ఏమిటంటే ఆరంభములో అవి శాపమును గూర్చిన వ్యక్తీకరణతో ఆరంభమౌతాయి.

శాపమును గూర్చిన దేవోక్తి యొక్క ఒక ఉదాహరణ యెషయా 5:8-10లో కనిపిస్తుంది. ప్రజలు తమకు నచ్చినంత భూమిని కొనుగోలు చేయడం ద్వారా బీదలను బాధించుచున్నారని ఇక్కడ ప్రవక్త ప్రకటించుచున్నాడు. శాపమును గూర్చిన వ్యక్తీకరణ యెషయా 5:8లో కనిపిస్తుంది: "మీకు శ్రమ," అని యెషయా చెప్పుచున్నాడు. యెషయా చెప్పుచున్నది ఆశీర్వచనము కాదు కాని దేవుని యొద్ద నుండి వచ్చు శాపమైయున్నది. అతని దేవోక్తి యొక్క ఆరోపణ 5:8లో ఉన్న శాపమును గూర్చిన వ్యక్తీకరణను అనుసరిస్తుంది:

> స్థలము మిగులకుండ మీరు మాత్రమే దేశములో నివసించునట్లు ఇంటికి ఇల్లు కలుపుకొని పొలమునకు పొలము చేర్చుకొను మీకు శ్రమ (యెషయా 5:8).

మోషే దినములలో, ప్రతి కుటుంబమునకు శాశ్వత నివాసమును దేవుడు స్థాపించాడని మనం ఎల్లప్పుడు జ్ఞాపకం చేసుకోవాలి. అయితే, యెషయా దినములలో, ధనికులైన యూదులు తమ కొరకు



వీడియోలు, స్టడీగైడ్స్ మరియు అనేక ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ను thirdmill.org నందు సందర్శించండి

సాధ్యమైనంత భూభాగమును కొనుగోలు చేసి నిబంధనా పరిశుద్ధతను ఉల్లంఘించారు. కాబట్టి యెషయా 5:9-10లో, ప్రవక్త నిబంధనను ఉల్లంఘించిన వీరి మీద శిక్షను ప్రకటించాడు.

> నేను చెవులార వినునట్లు సైన్యములకధిపతియగు యెహోవా స్పష్టముగా ఈ మాట నాతో సెలవిచ్చెను. నిజముగా గొప్పవియు దివ్యమైనవియునైన యిండ్లు అనేకములు నివాసులులేక పాడైపోవును. పది ఎకరముల ద్రాక్షతోట ఒక కుంచెడు రస మిచ్చును తూమెడుగింజల పంట ఒక పడి యగును (యెషయా 5:9-10).

అనేక ప్రవచనములలో మనము చూచినట్లుగా, శిక్ష నేరముకు తగినదిగా ఉన్నట్లు ఇక్కడ మనం చూస్తాము. ధనవంతులు ఆస్తిని సేకరించుట ద్వారా తమ ఆర్థిక ప్రయోజనమును పొందుకొనుటకు ప్రయత్నించారు, కాని వారి ప్రయత్నములు అన్నియు వ్యర్థము అని దేవుడు నిర్ధారించబోతున్నాడు. ఇటువంటి శాపమును గూర్చిన దేవోక్తులు ప్రవచన గ్రంథములంతటా కనిపిస్తాయి.

## వ్యాజ్యము

తీర్పు మరియు శాపమును గూర్చిన దేవోక్తులతో పాటుగా, ప్రవక్తలు వ్యాజ్యము రూపములో కూడా నిబంధన శాపములను ప్రకటించారు. హెబ్రీ పదమైన *రిబ్* (ריב) ఇటువంటి ఉపదేశ రూపముతో సంబంధం కలిగి ఉంటుంది. సాధారణంగా, *రిబ్* అను పదమునకు "పోరాడుట" లేదా "కష్టపడుట" అని అర్థము, కాని ప్రవచన గ్రంథములలో ఇది ఒక ప్రత్యేకమైన ప్రాముఖ్యతను సంతరించుకుంటుంది. ఇది ఒక చట్టపరమైన వ్యాజ్యమును సూచిస్తుంది. ఇది గొప్ప రాజైన, యెహోవా న్యాయస్థానములో జరిగే చట్టబద్ధమైన చర్యకు లేదా ఒక వ్యాజ్యముకు సాంకేతిక పదముగా ఉంది.

ప్రవక్తలు ఎల్లప్పుడు పరలోక దర్శనములను, దేవుని యొక్క పరలోక సింహాసనమును చూచేవారని మనం ఇప్పటికే చూశాము. మరియు అనేకసార్లు దేవుని సింహాసనమును ఒక న్యాయస్థానముగా చూసేవారు, తద్వారా, సాంకేతిక పదము వెలుగులోకి వస్తుంది. దేవునిని ప్రాసిక్యూటర్ గా మరియు న్యాయమూర్తిగా కూడా చూస్తారు. దేవుని ప్రజలకు వ్యతిరేకముగా సాక్షులు పిలువబడతారు, మరియు ప్రజలు దేవుడు అభియోగాలు మోపిన ప్రతివాదులుగా ఉన్నారు. ఇప్పుడు, సాధారణంగా ప్రవచన గ్రంథములలో పూర్తి-స్థాయిలో వ్యాజ్యమును మనము కనుగొనలేము, కాని చాలాసార్లు సవరించబడిన వ్యాజ్యములను మనం చూస్తాము. ఒక *రిబ్*, లేదా ఒక వ్యాజ్యములో, అనేక విషయాలు ఉన్నాయి. మొదటిగా, కోర్టు సన్నివేశములో, కోర్టుకు తాకీదులు ఉంటాయని మనం భావిస్తాము. సాక్షులు గుర్తించబడతారు. అప్పుడు నేరము చేసిన వారి యెడల తాను ఎంత కనికరముతో ఉన్నాడో దేవుడు సమీక్షిస్తాడు, మరియు చాలాసార్లు ఏదో ఒక విధమైన ప్రతిస్పందన ఇవ్వబడుతుంది, మరియు కొన్నిసార్లు ప్రవక్తే స్వయంగా జవాబిస్తాడు. దేవుడు నేరారోపణ చేసిన తరువాత శిక్ష ప్రకటించబడుతుంది.

పూర్తి వ్యాజ్యమును గూర్చిన ఒక ఉత్తమ ఉదాహరణ మీకా 6:1-16లో కనిపిస్తుంది. మొదటి వచనములో కోర్టుకు హాజరు కమ్మని చెప్పు తాకీదులను మనం వింటాము. యెహోవా సెలవిచ్చు మాట ఆలకించుడి:

నీవు వచ్చి పర్వతములను సాక్ష్యముపెట్టి వ్యాజ్యెమాడుము, కొండలకు నీ స్వరము వినబడనిమ్ము (మీకా 6:1).

తరువాత రెండవ వచనములో, స్వయంగా సాక్షులతో మాట్లాడుట మనము చూస్తాము:

నిశ్చలములై భూమికి పునాదులుగా ఉన్న పర్వతములారా, యెహోవా ఆడు వ్యాజ్యెము ఆలకించుడి (మీకా 6:2).

సాక్షులను గూర్చి పలికిన ఈ మాటలు తరువాత, దేవుడు ఆయన ప్రజల యెడల కలిగియున్న కనికరమును గూర్చి కోర్టుకు జ్ఞాపకం చేస్తున్నాడు. మూడవ వచనములో, మనము ఈ మాటలు చదువుతాము:

నా జనులారా, నేను మీకేమి చేసితిని? మిమ్ము నేలాగు ఆయాసపరచితిని? అది నాతో చెప్పుడి (మీకా 6:3).

అప్పుడు ప్రవక్తయైన మీకా ప్రజల తరపున మాట్లాడుతూ, 6 నుండి 8 వచనములలో దేవుని ప్రశ్నకు వినయముగా స్పందిస్తాడు. 6వ చనములో ఆయన ఇలా చెప్పాడు:

ఏమి తీసికొని వచ్చి నేను యెహోవాను దర్శింతును? ఏమి తీసికొని వచ్చి మహోన్నతుడైన దేవుని సన్నిధిని నమస్కారము చేతును? (మీకా 6:6)

అప్పుడు, రాజ్యము యొక్క అపరాధ భావనను అంగీకరిస్తూ, వచనము 8లో మీకా దీనిని ముగించాడు:

మనుష్యుడా, యేది ఉత్తమమో అది నీకు తెలియజేయబడియున్నది; న్యాయముగా నడుచుకొనుటయు, కనికరమును ప్రేమించుటయు, దీనమనస్సుకలిగి నీ దేవుని యెదుట ప్రవర్తించుటయు, ఇంతేగదా యెహోవా నిన్నడుగుచున్నాడు (మీకా 6:8).

ప్రవక్త యొక్క స్పందన తరువాత, 10-12 వచనములలో ఆరోపణలు, మరియు 13-16 వచనములలో శిక్షలు కనిపిస్తాయి. ఈ వాక్యభాగమునకు పోలిన వ్యాజ్యములు, ప్రవచన గ్రంథములలో దేవుడు వారి మీద నేరారోపణ చేస్తూ తీర్పు రాబోతుంది అని ప్రకటించే మార్గములలో ఒకటిగా కనిపిస్తాయి.

## ఆశీర్వాదమును గూర్చిన ఉపదేశములు

మనము చూసినట్లుగా, ప్రవక్తలు ఆయన ప్రజలకు వ్యతిరేకముగా దేవుని యొక్క తీర్పును మాత్రమే ప్రకటించలేదు. దేవుడు తన ప్రజలకు ఆశీర్వాదములను కూడా అనుగ్రహిస్తాడు అని ప్రకటించారు. ప్రవక్తలు ఆయన ప్రజలకు దైవిక ఆశీర్వాదములను ప్రకటించడానికి ప్రాథమికంగా రెండు మార్గములు ఉన్నాయి: ఒక వైపు, ప్రవక్తలు దేవుని ప్రజల యొక్క శత్రువుల మీద తీర్పును

ప్రకటించారు. మరోప్రక్క, దేవుని ప్రజలకు ఆశీర్వాదములు ప్రకటించారు. మొదటిగా, శత్రువుల మీద తీర్పు దేవుని ప్రజలకు ఆశీర్వాదముగా ఎలా మారిందో చూద్దాము.

## శత్రువుల యొక్క తీర్పు

ఇశ్రాయేలు చరిత్రయందంతటా, అన్యరాజ్యములు దేవుని ప్రజలను బాధించాయి, మరియు ఈ శత్రువుల మీద తీర్పును ప్రకటించుమని ప్రవక్తలను ఆజ్ఞాపించుట దేవుడు తన ప్రజలకు అనుగ్రహించు గొప్ప బహుమానములు మరియు ఆశీర్వాదములను ప్రకటించుటకు ఒక మార్గమైయున్నది. తత్ఫలితంగా, మనము అన్యజనులైన శత్రువులకు ఆపాదించబడు తీర్పును గూర్చిన దేవోక్తులను, శాపమును గూర్చిన దేవోక్తులను మరియు వ్యాజ్యములను ప్రవచన గ్రంథములంతటా చూస్తాము. ఉదాహరణకు, నహూము 3:1లో నీనెవె పట్టణమును గూర్చి మనము ఈ మాటలు చదువుతాము:

> నరహత్య చేసిన పట్టణమా, నీకు శ్రమ; అది ఎడ తెగక యెర పట్టుకొనుచు మోసముతోను బలాత్కారముతోను నిండియున్నది (నహూము 3:1).

అన్యరాజ్యముల యెడల తీర్పును గూర్చిన దేవోక్తులు, శాపములు, మరియు వ్యాజ్యములు ద్వంద్వ-ఉద్దేశ్యమును కలిగి ఉన్నాయి. దేవుడు ఇశ్రాయేలు యొక్క శత్రువులను నాశనము చేయబోవుచున్నాడని అవి ప్రకటిస్తాయి, అయితే దేవుడు తన ప్రజలను విడిపిస్తాడు అని ధృవీకరించు భావార్థక ఉద్దేశ్యమును కూడా అవి కలిగి ఉన్నాయి.

## ఆశీర్వాదమును గూర్చిన దేవోక్తులు

శత్రువుల మీద తీర్పును ప్రకటించుటతో పాటుగా, ప్రవక్తలు ఆశీర్వాదమును గూర్చిన దేవోక్తులను ప్రకటిస్తూ ఇశ్రాయేలుకు నిరీక్షణ కలిగించు మాటలను ప్రకటించారు. ఆశీర్వాద ప్రకటనలు మార్పుచెందదగినవిగా ఉంటాయి మరియు అవి చాలా భిన్నముగా ఉంటాయి, కాని ఒక ప్రధానమైన క్రమమును మాత్రం చాలాసార్లు మనము చూడగలుగుతాము. మొదటిగా, కొన్ని పరిచయ పలుకులు కనిపిస్తాయి, మరియు తరువాత ఆశీర్వాదమునకు కారణములు కూడా కనిపిస్తాయి. అటు తరువాత ఆ ఆశీర్వాదము ఏమై ఉన్నదో దేవోక్తులు వివరిస్తాయి. ఉదాహరణకు, యిర్మీయా 35:18-19లో ప్రవక్తయైన యిర్మీయా రేకాబీయులకు ఆశీర్వాదమును ప్రకటించాడు. 18వ వచనములోని మొదటి భాగములో ఈ దేవోక్తిని గూర్చిన పరిచయమును మనం చూస్తాము.

> ఇశ్రాయేలు దేవుడును సైన్యములకధి పతియునగు యెహోవా ఈలాగు సెలవిచ్చుచున్నాడు (యిర్మీయా 35:18).

ఈ పరిచయ సూత్రము తరువాత దేవుడు తన ప్రజలకు ఆశీర్వాదమును అనుగ్రహించబోవుటకు కారణము కనిపిస్తుంది. 18వ వచనము యొక్క రెండవ భాగములో, ఈ మాటలను మనము చదువుతాము:

> మీ తండ్రియైన యెహోనాదాబు ఆజ్ఞకు విధేయులై అతని విధులన్నిటిని గైకొని అతడు మీకాజ్ఞాపించిన సమస్తమును అనుసరించుచున్నారు (యిర్మీయా 35:18).

తరువాత ఆశీర్వాదమును గూర్చిన ప్రకటన 19వ వచనములో కనిపిస్తుంది:

> నా సన్నిధిలో నిలుచుటకు రేకాబు కుమారుడైన యెహోనాదాబునకు సంతతివాడు ఎన్నడునుండక మానడు (యిర్మీయా 35:19).

యిర్మీయా 31:31-34లో ఆశీర్వాదమును గూర్చిన మరొక సుప్రసిద్ధ దేవోక్తి కనిపిస్తుంది. మొదటిగా, వచనములు 31-33లో దేవుడు ఆశీర్వాదమును ప్రకటిస్తాడు. యిర్మీయా 31:31లో మనము ఈ మాటలను చదువుతాము:

> ఇదిగో నేను ఇశ్రాయేలువారితోను యూదావారితోను క్రొత్త నిబంధన చేయు దినములు వచ్చుచున్నవి; ఇదే యెహోవా వాక్కు (యిర్మీయా 31:31).

ఇశ్రాయేలు చెర నుండి పునరుద్ధరించబడిన తరువాత వచ్చే క్రొత్త నిబంధన ఆశీర్వాదములను గూర్చి ప్రవక్త ప్రకటించాడు. తరువాత యిర్మీయా 31:34లో ఈ ఆశీర్వాదము యొక్క కారణమును మనం చూస్తాము:

> నేను వారి దోషములను క్షమించి వారి పాపములను ఇక నెన్నడును జ్ఞాపకము చేసికొనను (యిర్మీయా 31:34).

క్షమించుటలో దేవుని కృప నూతన నిబంధన వాగ్దానమునకు ఆధారమైయ్యింది.

## మిశ్రమ ఉపదేశములు

కాబట్టి దేవుని ఆశీర్వాదములు మరియు దేవుని శాపములు రెండింటిని గూర్చి మాట్లాడే విలక్షణమైన ఉపదేశములను ప్రవక్తలు కలిగియున్నారని మనము చూశాము. అయితే అనేకసార్లు ప్రవచన గ్రంథములలో మిశ్రమ ఉపదేశములను కూడా మనం చూస్తాము. ఇప్పుడు ఈ మిశ్రమ ఉపదేశములు అనేక రూపములలో ఉంటాయి మరియు మనం వాటిలో కొన్నిటిని మాత్రమే చర్చించగలము. అయితే మనం గుర్తుంచుకొనవలసిన ఒక విషయం ఏమిటంటే ఈ మిశ్రమ ఉపదేశములు దేవుని ఆశీర్వాదములు మరియు దేవుని శాపములను సూచించే సామర్థ్యమును కలిగినవిగా ఉన్నాయి.

### తీర్పు-రక్షణను గూర్చిన దేవోక్తులు

మొదటిగా, ఒకే ఉపదేశములో కొందరికి తీర్పు మరికొందరికి ఆశీర్వాదము ఇవ్వబడినప్పుడు, మనం తీర్పు-రక్షణను గూర్చిన దేవోక్తులను గూర్చి మాట్లాడవచ్చును. మిశ్రమ ఉపదేశముకు యెషయా 57:14-21 ఒక మంచి ఉదాహరణగా ఉంది, అక్కడ దుష్టుల యెడల తీర్పు వాక్కులు మరియు నీతిమంతుల యెడల రక్షణ వాక్కులు ప్రకటించబడ్డాయి.

### పశ్చాత్తాపమునకు పిలుపు

అంతేకాకుండ, చాలాసార్లు ప్రవక్తలు తీర్పును గూర్చి హెచ్చరిస్తూ పశ్చాత్తాపపడమని ప్రజలను పిలచారు మరియు పశ్చాత్తాపపడిన వారికి ఆశీర్వాదములను అనుగ్రహించారు. పశ్చాత్తాప పిలుపును



వీడియోలు, స్టడీగైడ్స్ మరియు అనేక ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ను thirdmill.org నందు సందర్శించండి

గూర్చిన ఒక ఉదాహరణ యెషయా 55:13లో కనిపిస్తుంది. తమ చెడు మార్గముల నుండి వెనుదిరిగి పశ్చాత్తాపపడమని ప్రవక్త దేవుని ప్రజలకు పిలుపునిచ్చాడు.

### యుద్ధమునకు పిలుపు

ఇతర సమయములలో ప్రవక్తలు తమ పాఠకులను యుద్ధమునకు పిలచేవారు. మరలా, ఈ పిలుపులు మిళితము చేయబడ్డాయి ఎందుకంటే అవి విజయము లేదా ఓటమిని గూర్చిన పిలుపులుగా ఉంటాయి. ఉదాహరణకు, హోషేయ 5:8-11లో యుద్ధమునకు పిలుపును మనం చూస్తాము.

### ప్రవచనాత్మక వివాదం

మిశ్రమ ఉపదేశముల యొక్క మరొక ఉదాహరణ ప్రవచనాత్మక వివాదము. ప్రవక్తలు ఇతర ప్రవక్తలతో వాదములు లేదా వివాదములు పెట్టుకునేవారు. ఉదాహరణకు, మీకా 2:6-11లో అబద్ధ ప్రవక్తల దృక్కోణములకు వ్యతిరేకముగా ప్రవక్త వాదించాడు. వాదములు రాబోవునటువంటి ఆశీర్వాదమును లేదా తీర్పును ప్రకటించేవిగా ఉన్నాయి.

### ఉపమానములు

చివరిగా, ప్రవక్తలు మిశ్రమ ఉపదేశములను ఉపమానముల శైలిలో ప్రకటించేవారు. ఉపమానములు అనేవి దేవుని కృపను గూర్చిన భావార్థక ప్రకటనలుగా లేదా ఆయన తీర్పును గూర్చిన అభావార్థక ప్రకటనలుగా ఉండవచ్చును. యెషయా 5:1-7 ప్రవచన గ్రంథములలో ఉపమానము యొక్క గొప్ప ఉదాహరణగా ఉంది. అక్కడ, ప్రవక్తయైన యెషయా ఇశ్రాయేలును ద్రాక్షాతోటతో పోల్చాడు.

ప్రవచన గ్రంథములన్నిటిలో అనేకమైన వివిధ మిశ్రమ దేవోక్తులను మనం చూస్తాము, అయితే వాటిని మనం పరిశీలన చేసినప్పుడు, ఈ ఉపదేశములు నిబంధనా ఆశీర్వాదములను లేదా శాపములను ప్రకటించడానికి ఇవ్వబడినవి అను సత్యమును గ్రహించునట్లు మనం జాగ్రత్త వహించాలి.

## ముగింపు

ప్రవచనాత్మక సాహిత్యములో ప్రవక్తలు ఇచ్చిన అనేక రకమైన ఉపదేశములు ఉన్నాయని మనం చూశాము. చారిత్రిక కథనములు మరియు దేవునితో సంభాషణతో పాటుగా, ప్రవక్తలు ఎక్కువ సమయము, దేవుని వాక్యమును ప్రజలకు అందించుటలో గడిపేవారు. ప్రవచన గ్రంథములలో కనిపించే వివిధ రకముల శైలుల యెడల అవగాహన పొందుటను మనము అతిగా ఉద్ఘాటించగలము అని ఊహించుట చాలా కష్టముగా ఉంటుంది. ప్రవచన గ్రంథములను మనము చదివినప్పుడు చాలాసార్లు మనల్ని మనము కోల్పోయినట్లు మరియు సందిగ్ధంలో ఉన్నట్లు భావిస్తాము ఎందుకంటే అక్కడ మనకు కనిపించే వివిధ రకములైన విషయాలు మనకు అవగాహనలో ఉండవు. ప్రవచన గ్రంథములలో కనిపించే చారిత్రక కథనములు, దేవునితో సంభాషణ అదే విధముగా ప్రజలతో సంభాషణను గూర్చిన కథనములను మనము చూశాము. మనము ప్రవచన గ్రంథములను చదివి, వాటి యొక్క శైలులను దృష్టిలో

ఉంచుకొనినప్పుడు, వారి దినములలో అవి ఎలా అనువర్తించబడినవో మరియు నేడు అవి ఏ విధముగా అనువర్తించబడుతున్నాయో మనం అర్థం చేసుకొనగలుగుతాము.



వీడియోలు, స్టడీగైడ్స్ మరియు అనేక ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ను thirdmill.org నందు సందర్శించండి